

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

డీకే శివకుమార్ కన్నా ఎక్కువ మెజార్టీ ఇవ్వాలి

కొడంగల్‌ను అభివృద్ధి చేస్తే..తనపై పోటీ చేయాలని సవాల్



- కొడంగల్ ప్రజలకు, కేసీఆర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు
- గ్రూపులు, గుంపులు వదిలి ఏకం కావాలి
- ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే కాంగ్రెస్ రావాలి
- అభివృద్ధి చేయని నాయకులు ఓట్లు ఎట్లా అడుగుతారు
- వేలాదిమందితో ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

డీకే శివకుమార్ కంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి కోడంగల్ ప్రజలను కోరారు. అంతకుముందు కోడంగల్ వచ్చిన ఆయన శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తన నివాసంలో నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం వేల మందితో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గురానాథ్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చరిత్రలో కోడంగల్‌కు మొదటిసారి మంచి అవకాశం వచ్చిందని ఇదంతా కోడంగల్ ప్రజలు ఇచ్చిందే అన్నారు. కోడంగల్‌కు కృష్ణా జలాలు, జూనియర్ కళాశాలలు, కంపెనీలు వస్తాయని మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డిని నమ్మించి సిద్దిపేట, సిరిసిల్ల వలే అభివృద్ధి చేస్తామని చెప్పడంతో ప్రాంత అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యేని గెలిపిస్తే ఈ ప్రాంతానికి కృష్ణ జలాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సిమెంటు ఫ్యాక్టరీలు , మహబూబ్ నగర్, చించోలి జాతీయ రహదారి పనులు పూర్తికాలేదని, కృష్ణ రైల్వే లైన్ , చెప్పి దత్తత పేరుతో బీఆర్ఎస్ సన్నాసులు మోసం చేశారని విమర్శించారు. నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకువస్తే దాన్ని

మిగతా 2లో...

ఓట్లు కావాలంట.. సీట్లు ఇవ్వరట



- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లవీ దొంగనాటకాలు
- మంత్రి పదవులు కమ్యూనిస్టులకు కాలిగోటితో సమానం
- ఓట్లకు, నోట్లకు అమ్ముడు పోయే తత్వం కమ్యూనిస్టులది కాదు
- ప్రజాధనాన్ని లూటీ చేసి కోట్లు ఖర్చు చేస్తామంటున్నయ్
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్‌వెస్లీ

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

తెలంగాణలో జరగబోయే ఎన్నికల్లో కమ్యూనిస్టుల ఓట్లు కావాలంట, కానీ సీట్లు మాత్రం ఇవ్వడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొంగాటలాడుతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) స్థాయి సమావేశాన్ని ఇబ్రహీంపట్నంలోని పాషా,నరహరి స్మారక కేంద్రంలో నిర్వహించారు. జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పొలిట్ బ్యూరోసభ్యులు బీవీ రాఘవులుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీని అడ్డుకునేందుకే తాము ఆ పార్టీలతో చర్చలు జరిపాయమన్నారు. అందుకే మునుగోడు ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్‌లో తమ మద్దతు అవసరం లేదనుకున్న తరుణంలో కాంగ్రెస్ తమను ఆహ్వానించి మోసం చేసిందన్నారు. సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా లేవని, ఓట్లు మాత్రం

మిగతా 2లో...



ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

8లో...

- కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- కడ్తాల్ సమీపంలో నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశం

దరిచేరని దళితబంధు

ఆగమేఘాల మీద నియోజకవర్గానికి 1100 మంది నుంచి దరఖాస్తులు స్వీకరణ

- మూడు నెలలుగా దాని ఊసెత్తని వైనం
- దళితబంధు కోసం ఎదురు చూస్తున్న లబ్దిదారులు

నవతెలంగాణ-తాండూర్ రూరల్

ప్రభుత్వం ఎంచుకున్న లక్ష్యం బాగానే ఉన్నా అది ఆచరణలో అమలు కావడానికి ఏండ్లు పడుతుంది. దళితుల బాగు కోసం హుజరాబాద్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం పేరుతో రాష్ట్రంలో ఉన్న అర్హులైన దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇస్తున్నట్టు ప్రకటించారు. ఆ డబ్బుతో సరైన వ్యాపారం, వాహనాలు పెట్టుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. దానిలో భాగంగా హుజరాబాద్ నియోజకవర్గంలో ప్రవేశపెట్టి దళితులను ఎంపిక చేసి నిధులు విడుదల చేశారు. కొన్ని నెలల అనంతరం హుజరాబాద్ నియోజకవర్గంతో పాటు తెలంగాణలో ఉన్న మిగతా నియోజకవర్గాల్లో సైతం ఈ పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. దీంట్లో భాగంగా నియోజకవర్గానికి 100 మందిని ఎంపిక చేయాలని కలెక్టర్లు, ఎమ్మెల్యేలను కమిటీలో పెట్టి నోటీఫికేషన్ విడుదల



(ఫైల్)

చేసింది. మొదటి విడతలో ఎంపికైన లబ్దిదారులు కార్లు, ట్రాక్టర్లు, గొర్రెల వ్యాపారం, వివిధ రకాల వ్యాపారాలు పెట్టుకున్నారు. వాటిని సైతం స్థానిక ఎమ్మెల్యేలతో లబ్దిదారులకు పంపిణీ చేశారు.

మిగతా 2లో...

ఓట్లు కావాలంట..సీట్లు ఇవ్వరట



(మొదటిపేజీతరువాయి)

కావాలంటున్నాయన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మంత్రి పదవులు ఆశ చూపుతున్నాయని గుర్తు చేశారు. కమ్యూనిస్టులకు మంత్రులు, ఎమ్మెల్సీ పదవులు ముఖ్యం కాదని ఆ పదవులు కాలిగోటితో సమానమన్నారు. దేశ ప్రధాని పదవిని సైతం వదులుకున్న ఘనత కమ్యూనిస్టులకే దక్కిందన్నారు. ఎర్రజెండాలు లేకుండా చేయాలన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుటిల ఎత్తుగడలను అర్థం చేసుకోలేనంత అమాయకులు కమ్యూనిస్టులు కారన్నారు. అందుకనే ప్రజాక్షేత్రంలో తెలుసుకునేందుకే తెలంగాణ వ్యాప్తంగా 17 స్థానాలను ప్రకటించారని చెప్పారు. మరిన్ని స్థానంలో పోటీ చేస్తామని ప్రకటించారు. ప్రజాదానాన్ని లూటీ చేసి కోట్లు దండుకొని ఖర్చు చేస్తామంటున్న నాయకులను ప్రజాక్షేత్రంలో నిలవరిస్తామన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వం కలిగిన కమ్యూనిస్టులు ఏ పదవులు లేకుండానే వేలాది ఎకరాల భూములను పంపిణీ చేశారన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కల్పించింది ఎర్రజెండా మాత్రమేనన్నారు. ఆ విషయాన్ని పాలక పక్షాలు గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ముదిగొండలో ఇండ్ల స్థలాలు, ఇండ్లు, భూ పంపిణీ కోసం జరిగిన పోరాటంలో ఏడుగురు అమాయకులను కాల్చి చంపిందని గుర్తు చేశారు. అంతకుముందు చంద్రబాబు ప్రభుత్వం సైతం విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు యువకిశోరాలను బలి తీసుకుందన్నారు. రేపు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అవే విధానాలను కొనసాగిస్తుందన్నారు. మరోవైపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని అడ్డుకునేందుకు లౌకిక శక్తులకు మద్దతు ఇస్తామని చెప్పారు. సీపీఐ(ఎం) ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో అమలుకు ఉద్యమిస్తామన్నారు. విద్యా, వైద్యం,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాను



ప్రకటించడం మేనిఫెస్టోను భవిష్యత్తులో అమలు కోసం పాలకపక్షాలపై యుద్ధాన్ని ప్రకటిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో కమ్యూనిస్టులు ఔన్నత్యాన్ని చాటేందుకు గ్రామాల్లో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎర్రజెండా నాయకత్వంలోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. అమరులు పాషా నరహరి అమరత్వం సాక్షిగా ఈ ప్రాంతంలో ఎర్రజెండాను రెపరెపలాడిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు దమ్మొంటే మందు, మనీ లేకుండా పోటీ చేయగలవా అని ప్రశ్నించారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేశామన్నారు. నేటి ప్రభుత్వం ఆ భూములను వెనక్కి తీసుకుంటుందన్నారు. నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తుందన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు రక్షణ లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసనసభలోకి పంపించాలన్నారు. ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను చట్టసభల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకే ఆయుధంగా కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు పని చేస్తారని చెప్పారు.

10న సీపీఐ(ఎం) అభ్యర్థి నామినేషన్

ఇబ్రహీంపట్నం ఎన్నికల్లో పోటీ చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య ఈ నెల 10న తన నామినేషన్ దాఖలు చేయనున్నట్లు జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ ప్రకటించారు. ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రాల నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ ప్రారంభం కానుందన్నారు. ప్రతి ఒక్కరు రెడ్ షర్టులతో నామినేషన్ కు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పి.యాదయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, మధుసూదన్ రెడ్డి, జగదీష్, కవిత, జిల్లా కమిటీ సభ్యులు జగన్, రాంచందర్, రావుల జంగయ్య, ఏర్పుల నర్సింహ, మండల కార్యదర్శులు సీహెచ్ జంగయ్య, ఆలంపల్లి నర్సింహ, శ్యాంసుందర్, నాయకులు కిషన్, ఐద్వా జిల్లా కార్యదర్శి సుమలత, వ్యకాస జిల్లా అధ్యక్షులు అంజయ్య ప్రజాసంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీలున్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- బండ్లగూడలో ఓటు పై అవగాహన ర్యాలీ
- కమిషనర్ శరత్ చంద్ర

నవతెలంగాణ-గండిపేట్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ లో అధికారుల సమక్షంలో ఓటు వేయాలని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు



ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రజాస్వామ్యంలో మంచి పాలన అందించే వారికి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దరిచేరని దళితబంధు

(మొదటిపేజీతరువాయి)

కొందరికే ఈ పథకం వర్తించింది, దీంతో పాటు దళితబంధు కేవలం కావాల్సిన నాయకులకు మాత్రమే ఇచ్చారన్న విమర్శలు సైతం వచ్చాయి. దీంతో ప్రభుత్వం మొదటి విడత ఒక్కటే కాకుండా ఈ పథకం నిరంతరం కొనసాగుతుందని ప్రభుత్వం తెలిపింది. రెండో విడత నోటీఫికేషన్ విడుదల చేస్తు ఈసారి నియోజకవర్గానికి 1100ల చొప్పున లిస్టు ఇవ్వాలని కలెక్టర్లు, ఎమ్మెల్యేలను ఆదేశించింది. దీంతో ఆగమేఘాల మీద దరఖాస్తుదారులను ఎంపిక చేశారు. అయితే మూడు నెలలు గడుస్తున్న ఇప్పుడు దాని ఊసేలేదు. ఇప్పుడు ఎన్నికల కోడ్ రావడంతో దరఖాస్తు దారులు తమకు ఇంకా ఇప్పుడు దళితబంధు వస్తుందని ప్రశ్నిస్తున్నారు.

ఆచరణలో అమలు కావడం లేదు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు ఎంచుకున్న లక్ష్యం బాగానే ఉంది కానీ అది ఆచరణలో అమలు కాకపో వడంతో రోజురోజుకూ నీరుగా రుతుంది. 3 నెలల కింద రెండో విడత కింద నియోజకవర్గానికి 1100 మంది చొప్పున లబ్దిదా రులను ఎంపిక చేశారు. 3 నెలలు గడిచినా దాని ఊసే లేదు. ఆగ మేఘాలపై అధికారులు ఎంపిక చేసి పూర్తి చేశామని వారం రోజుల్లో డబ్బులు జమవు తాయని ఎన్నికలు ముగిశాక లబ్దిదారులకు యూనిట్లు పంపిణీ జరుగుతుందని మభ్యపెడుతున్నారు తప్ప అమలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎంపిక చేసిన లబ్దిదారులతోపాటు ప్రతి కుటుంబానికీ దళితబంధు చేరే విధంగా అధికారులు చొరవ తీసుకున్నప్పుడే దాని లక్ష్యం నెరవేరుతుంది.

గుంత బాసుపల్లి సర్పంచ్ జగదీష్

యువత ఇప్పటికైనా మేల్కోవాలి



యువత ఇప్పటికైనా మేలుకోవాలి. సాధిం చుకున్న స్వరాష్ట్రంలో రోజురోజుకూ నిరుద్యోగం పెరుగుతుంది తప్ప ఏ ఒక్క కుటుం బానికి లబ్ది చెందడం లేదు. ఎందరో యువకులు బలిదానాలు చేసుకున్న రాష్ట్రంలో రాచరిక పాలన కొనసా గుతుంది. నీళ్లు, నియామకాలు, నిధులు అనే నినాదంతోనే రాష్ట్రం ఏర్పడింది. ఇప్పటికే రెండుసార్లు గ్రూప్-1 పరీక్షలు రాసిన అవి రద్దు చేసింది తప్ప ఉద్యోగాలు కల్పించలేదు. దళితులకు రూ.10 లక్షల దళితబంధు ఒక కుటుంబంలో అందిస్తామని ఆశలు చూపిస్తున్నారు తప్ప ఆచరణలో అమలు చేయడం లేదు.

తాండూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బోయ అశోక్ కుమార్

ప్రతి దళిత కుటుంబానికీ దళితబంధు ఇవ్వాలి



ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ద్వారా లబ్దిచేరాలి. రాష్ట్రం వస్తే కాపల కుక్కల పడికాపులు కాస్త అన్న ముఖ్య మంత్రి మాటలు నీటి మూటలుగానే మిగిలి పోయాయి. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఎర్రజెండా పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతాడు తప్ప వారి బాగోగుల కోసం పనిచేయడం లేదు. ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలను ప్రవేశ పెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికీ చేరవేసిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలి. ఏ హామీ నెరవేర్చకుండా ఎన్నికలకు వెళ్లడం ఏంటి అని ప్రశ్నించారు.

సీఐటీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్

డీకే శివకుమార్ కంటే ఎక్కువ మెజార్టీ ఇవ్వాలి

(మొదటిపేజీతరువాయి)



కలరాసారన్నారు. గొల్ల, కురుమ సోదరులు 40 వేలు డీడీలు కట్టిన ఇప్పటికీ గొర్రెలు పంపిణీ చేయలేదన్నారు. గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేటలో ఇచ్చారు మరీ, కోడంగల్‌లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కోడంగల్ ప్రజలు ఓట్లు వేసి కేసీఆర్‌ను ఎంపీ గెలిపిస్తే ఈ ప్రాంతానికి ఎందుకు న్యాయం చేయలేదన్నారు. కోడంగల్‌ను అభివృద్ధి చేసి ఉంటే తనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఈ ఎన్నికలు కోడంగల్ ప్రజలకు, కేసీఆర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలు అన్నారు. ఈ ఎన్నికలు భవిష్యత్ తరాలను తీర్చిదిద్దుతయన్నారు. అనేక సార్లు ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పోరాటం చేసినట్టు గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే కోడంగల్ ప్రజల సమస్యలపై అసెంబ్లీలో ఏనాడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు.కోడంగల్ కోసం ఏం అడగని సన్యాసి ఓట్లు ఎట్లా అడుగుతారని ప్రశ్నించారు. కర్ణాటకలో డీకే శివకుమార్ నియోజకవర్గంలో నామినేషన్ రోజు మాత్రమే వెళ్లి వచ్చిన లక్షా ఇరవై మూడు వేల మెజార్టీ ఇచ్చారు. కర్ణాటకలో డీకే శివకుమార్ కన్నా ఎక్కువ మెజారిటీ కోడంగల్ ప్రజలు ఇవ్వాలని ప్రజలను కోరారు. కోడంగల్ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తే నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకాన్ని రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తానన్నారు. కృష్ణా రైల్వే లైన్‌ను సంవత్సర కాలంలో పూర్తి చేస్తానని తెలిపారు. బొంరాస్ పేట్, దౌల్తాబాద్ మండలాలలో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కోడంగల్‌లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ విద్యను ఇక్కడే అందిస్తామన్నారు. మహిళలకు ప్రత్యేక జూనియర్ కళాశాలలే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కోడంగల్ బిడ్డలు ఏ ప్రాంతానికి వెళ్లిన కొడంగల్ అంటే కుర్చీ వేసి కూసున్నబెట్టే విధంగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాలు ఎన్నికల ప్రచారం నిర్వహించాలని మీ బిడ్డగా వెళుతున్నానని కోడంగల్ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని కోరారు. గ్రూపు లేకుండా గుంపులు లేకుండా అందరూ కలిసిరావాలని కోరారు. కోడంగల్ ప్రజలు ఏకమై వేలాదిగా తరలివచ్చి నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్న అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కోడంగల్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేక కేసీఆర్, కేటీఆర్‌లు ఈ ప్రాంతానికి సైతం రావడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు తనను ఓడించాలని కుట్రలు పన్నుతున్నారని, ప్రజలు గమనించి అలాంటి వారికి బుద్ధి చెప్పాలన్నారు. 6 గ్యారెంటీలు అమలు జరగాలంటే తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, కోడంగల్ మండల అధ్యక్షులు నందరం ప్రశాంత్, టిపిసిసి ప్రతినిధి యూసుఫ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు, పట్టణ అధ్యక్షులు నయుం, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు వెంకట్ రావు, బోడి వెంకట్ రెడ్డి, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కు ఓటేస్తే కష్టాలు, బీఆర్ఎస్‌కు ఓటేస్తే అభివృద్ధి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

నవతెలంగాణ-షాద్‌నగర్



కాంగ్రెస్ కు ఓటేస్తే కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనని, అందుకే మరొక్కసారి బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొందుర్గు మండలంలోని రేగడిచిలకమర్రి, ముట్పూర్, టేకులపల్లి, ఉత్తరాసపల్లి, భైరంపల్లి, మహాదేవ్‌పూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే షాద్‌నగర్ మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే రాష్ట్ర అంధకారం అవుతుందని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవని అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దని, ఆలోచించి ఓటు వేసే ముందు అభివృద్ధి వైపు నిలవాలన్నారు. ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణను దేశంలోనే నెంబర్-1గా నిలిపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందే ఉందని మరింత అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీష్వ కృష్ణయ్య, వంకాయల నారాయణరెడ్డి, తాండ్ర వెంకట్ రెడ్డి, రామకృష్ణ, గోపాల్, వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పిఎసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మండలాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ రాంరెడ్డిరెడ్డి, నర్సింలు, దర్గా రామచంద్రయ్య,రాజా రామేశ్వర్ రెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి, పవిత్రమ్మ, ఖాళీళ్, ఆంజనేయులు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య



నవతెలంగాణ-షాబాద్

సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమం అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. సోమవారం మండలంలోని సోలిపేట్, మద్దూర్, హైతాబాద్, పెదవేడు, దామర్లపల్లి, లింగారెడ్డిగూడ గ్రామాల్లో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచా యన్నారు. షాబాద్ మండ లంలో చందన్‌వెల్లి, సీతా రాంపూర్లో అనేక పరిశ్రమలు వచ్చా యనీ, వాటితో యువతకు మంచి ఉపాధి లభి స్తుందన్నారు. పరి శ్రమల హబ్‌గా షాబాద్ రూపాం తరం చెందు తోం ద న్నారు. చేవెళ్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు నర్సింగ్‌రావు, ప్రధానకార్యదర్శి శ్రీరాంరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్ రెడ్డి, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, రమ్య కృష్ణరాంచంద్రారెడ్డి, శ్రీని వాస్‌గౌడ్, సులోచన, ఎంపీటీసీ లత మహిపాల్‌రెడ్డి, నాయకులు దేశమోళ్ల అంజనేయులు, నర్సింహారెడ్డి, మద్దూర్ మల్లేష్, గోపాల్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెదవేడులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యకు నిరసన సెగ

పెద వేడు గ్రామంలో ఎమ్మెల్యే యాదయ్య ప్రచారం నిర్వహిస్తుండగా కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు దళితులకు మూడుకరాలు ఎవరికి పంచారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఎంతమందికి ఇచ్చారని నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే యాదయ్య అక్కడ ప్రచారం చేయకుండానే వెనుదిరిగారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

- రాజకీయాలకతీతంగా ప్రతి గడపకూ చేరుతున్న సంక్షేమ పథకాలు
- పీఏసీఎస్ చైర్మన్ మంచె పాండు యాదవ్

నవతెలంగాణ-మహేశ్వరం

నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పట్టం కట్టాలని పీఎసీఎస్ చైర్మన్ మంచె పాండుయాదవ్ అన్నారు. సోమవారం అమీర్‌పేట్, మాణిక్యమ్మగూడ, చిన్నతుప్పర గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నియోజకవర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతో మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు రాజకీయాలకతీతంగా ప్రతి గడపకూ చేరుతున్నాయని చెప్పారు. నియోజకవర్గంలో మంత్రి చేస్తున్న అభివృద్ధి పనులే ఆమె గెలుపునకు బాటలు పడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షుడు రాఘవేందర్‌గౌడ్, మహమ్మద్ సాదక్, నాయకులు మంత్రి రాజేశ్, అంబయ్యయాదవ్, సుదాకర్‌రెడ్డి, కిష్టయ్య, రాజు, రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు ఓటేయం : చందన్‌వెల్లి భూనిర్వాసితులు

- ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తాం
- భూనిర్వాసితుల సంఘం నుంచి ఒక అభ్యర్థిని పోటీలో నిలబెడుతాం



నవతెలంగాణ-షాబాద్

చందన్‌వెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేయని బీఆర్ఎస్‌కు ఓటు వేయమని చందన్‌వెల్లి భూనిర్వాసితుల సంఘం ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘం అధ్యక్షుడు నీరటి అంజనేయులు మాట్లాడుతూ... చందన్‌వెల్లి భూనిర్వాసితులు అందరూ కలిసి నిరసనలు, దీక్షలు చేసి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, మంత్రులు, కేటీఆర్‌కు కూడా విన్నవించుకున్నా ప్రయోజనం లేదన్నారు. త్వరలో తమకు న్యాయం చేస్తామని చెప్పి, ఎవ్వరు పట్టించుకోలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే కాలె యాదయ్యకు, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రతీ గ్రామంలో ప్రచారం చేస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీకి ఓటు వేయవద్దని, భూని ర్వా సితుల సంఘం నుంచి ఒక అభ్యర్థిని పోటీలో ఉంచుతామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు జంగయ్య, ఉపాధ్యక్షులు నర్సింహులు, రెడ్డయ్య ప్రధాన కార్యదర్శి అనంతం, కోశాధికారి నర్సింహులు సంఘం నాయకులు, రైతులు రాంబాబుగౌడ్, దయాకర్, ఎల్లేష్, యూసఫ్, వెంకటయ్య, రాంచంద్రయ్య, కిష్టయ్య, అంజయ్య, వెంకటేష్, కిషన్, మల్లేష్, గణేష్, బాలమణి, పెంటమ్మ, జరినాబూగం, భాగ్యమ్మ, మంజుల, పుష్పమ్మ, పెంటమ్మ, సుగుణమ్మ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ-యాచారం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి కోరారు. సోమవారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామం బీజేపీ, టీడీపీ నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ గూటికి చేరుతున్నారని తెలి పారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలు, నాయ కులు గెలుపునకు నిరంతరం పని చేయా లన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో నియోజకవర్గ ఎంతో అభివృద్ధి పదంలో ముందుకు నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, ఓ యాదయ్య గౌడ్, మాజీ సర్పంచి జిల్లా శోభారాములు, పాలకూర్ల లక్ష్మీపతి గౌడ్, కాసాని రవి పార్టీలో చేరిన వారు పాల్గొన్నారు.

మంచాలలో బీజేపీ నాయకులు ప్రచారం



నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బీజేపీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేపట్టినట్టు బీజేపీ మంచాల మండల ఇన్‌చార్జి, ఆరుట్ల ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నూకం రాజు, వార్డు సభ్యులు మంద మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పాండు, నాయకులు రవీందర్ రెడ్డి, చంద్రమౌళి, వెంకటచారి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

కేసితండా నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-యాచారం

యాచారం మండల పరిధిలోని కెసి తండా నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మల్‌రెడ్డి రాంరెడ్డి సమక్షంలో కాంగ్రెసులో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మల్‌రెడ్డి రంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొర్ర అరవిందు నాయక్, వెంకట్‌రెడ్డి, సభావత్ మధుకర్ నాయక్, దేవా, బ్యారో, పార్టీలో చేరిన వారు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చేతాల సతీష్



నవతెలంగాణ-మంచాల

యూత్ కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చేతాల సతీష్ సోమవారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి చేతాల సతీష్‌కు నియమాకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి, జిల్లా నాయకులు చేతాల సంజీవ, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సమన్వయ కమిటీ అధ్యక్షులు ఎడమ నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పోలీసులు ముమ్మర తనిఖీలు



నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాల్టీ పరిధిలోని బొంగళూర్‌గేట్ సమీపంలో సోమవారం పోలీస్ యంత్రాంగం ముమ్మర తనిఖీలు చేపట్టింది. ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్టు స్టాటిక్ టీం వెహికిల్ చెకింగ్ ఇన్‌చార్జి తాండ్ర అశోక్ తెలిపారు. వారితో పాటు పోలీసులు రాజు, రజిత, లక్ష్మి, తదితరులున్నారు.

అభివృద్ధిని ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కొప్పు జంగయ్య



నవతెలంగాణ-ఆదిభట్ల

అభివృద్ధి చేసే నాయకుడిని ఆశీర్వ దించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కొప్పు జంగయ్య పిలుపునిచ్చారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టరాని వివరించారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నారని మౌనిక సుధాకర్‌గౌడ్, కార్యకర్తలు వెంకటేష్, దర్శన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మ
- గూడూరు గ్రామానికి చెందిన ఇతర పార్టీల వారు బీఆర్ఎస్‌లో చేరిక



నవతెలంగాణ-కందుకూరు

తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మ అన్నారు. సోమవారం కందుకూరు మండల గూడూరు గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఆ గ్రామ సర్పంచ్ శ్రీలత శ్రీహరి, ఆ పార్టీ జిల్లా నాయకులు కాకి దశరథ, శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమం పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ వైపే ఉన్నారనీ, కాంగ్రెస్ వారు ఎన్ని జిమ్మిక్కులు చేసినా విజయం సాధించేది బీఆర్ఎస్సే నని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డి, బలరాం, భిక్షపతి, మొయ్యరి బాబయ్య, జి పారిజాతం, భీమయ్య, మహేందర్ రెడ్డి, డైరెక్టర్ నరసింహ, మైనార్టీ అధ్యక్షులు ఎండి అలీ, శ్రీశైలం, కటికపల్లి సర్పంచ్ నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం గడ్డపైన గెలిచేది కాంగ్రెస్సే

- కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

ప్రజలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారనీ, మహే శ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలుపొందుతుందని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కందుకూరు మండల లేమూరు, బైరాగూడ గ్రామాల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే ప్రజలు తమను ఆదరించి ఓట్లు వేయాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో రాబో యేది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కపాటి పాండురంగారెడ్డి, అందుగుల సత్య నారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సభావాత్ కృష్ణా నాయక్, సహకార సంఘం మాజీ చైర్మన్ సరికొండ మల్లేష్, సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, రానా ప్రతాపరెడ్డి, గడిగే రాములుగౌడ్, నరేందర్ నాయక్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

11న విశ్వరూప మహాసభకు తరలాలి



నవతెలంగాణ-మహేశ్వరం

11న నిర్వహించే విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బక్కని రవి మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ,జరిగే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు .ఈ సభకు ప్రధాని నరేంద్ర మోడీ హాజరయ్యే బహిరంగ సభను విజయవంతం చేసి, మన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

అల్పాహారనికి బడ్జెట్ కేటాయించకపోతే వండటం ఎలా సాధ్యం?

- ప్రతి విద్యార్థికి రూ.25 లు పెంచాలి
- సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోనీ కృష్ణ
- ఎంఈవో వెంకట్‌రెడ్డికి వినతిపత్రం



నవతెలంగాణ-మంచాల

ప్రభుత్వ పాఠశాలలో ఉదయం పూట అల్పాహారం వండటానికి ప్రతి విద్యార్థికి రూ.25 లు బడ్జెట్‌ను పెంచాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోనీ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఉదయం పూట అల్పాహారం వండటానికి ప్రతి విద్యార్థికి రూ.10: 50 పైసలు ఇచ్చి పూరీలు, ఇడ్లీలు పెట్టాలని, అది కూడా ఉదయం 8 గంటల లోపు చేయాలని అధికారులు హుకుం జారీ చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ముఖ్యంగా ఒక వ్యక్తి హెూటల్‌లో టిఫిన్ చేస్తే రూ.30 నుంచి రూ.40లు చెల్లిస్తున్నారనీ, కానీ ఒక్కొక్క పాఠశాలలో 100 మంది విద్యార్థులు ఉంటే ఒక్కొక్క విద్యార్థికి 10 రూపాయల 50 పైసలకు టిఫిన్ ఎలా తయ్యారవుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో సన్న రవ్వ, దొడ్డు రవ్వ, కిచిడి, పులిహెూరా చేయడానికి మధ్యాహ్న భోజన కార్మికులు సిద్ధంగా ఉన్నారనీ తెలిపారు. కానీ అల్పాహారం తయారు చేయడానికి వంట పాత్రలు , గ్రైండర్లు, వంటగ్యాస్ సిలిండర్లు ప్రభుత్వమే అందించాలని కోరారు. అల్పాహారం చేసే కార్మికులకు ప్రతి నెలా రూ.1500లు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చింతక్రింది సరిత, అలివేలు, స్వాతి, రంగమ్మ, లక్ష్మి, కలమ్మ, తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
మంగళవారం | నవంబర్ 07 2023 | www.navatelangana.com

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి





నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐరన్ షాపులో బట్టలను ఇస్త్రీ చేశారు. అనంతరం కుట్టు మిషన్ షాపులో మిషన్‌పై బట్టలు కుట్టారు.

అభివృద్ధి పేరుతో పాలకవర్గాలు దోపిడీ

- **ఎంసీపీఐ(యూ) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అశోక్ ఓంకార్**



నవతెలంగాణ-మియాపూర్

అభివృద్ధి పేరుతో పాలకవర్గాలు రాష్ట్రాన్ని దోసు కుంటున్నారని ఎంసీపీఐ(యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అన్నారు. శేరిలింగంపల్లి శాసనసభ నియోజకవర్గ ఎన్నికలకు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఎంసీపీఐయూ అభ్యర్థి కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శేరిలింగంపల్లి కార్యాలయంలో నామినేషన్ దాఖల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ ఓంకార్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పేరుతో ఎంత అవినీతి పాలన జరిగిందో ప్రస్తుత బీఆర్ఎస్ పాలనను అంతే అవినీతి రాజ్యమేలు తుందని ఆరోపించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం ఐటి ఏరియా అయినప్పటికీ ఇక్కడ ప్రభుత్వ భూములు రాష్ట్ర పరిపాలన ఖజానాకు వరంగా మారడం ఒక భాగమైతే బీఆర్ఎస్ ప్రభుత్వ కను సన్నళ్లలో రియల్ స్టేట్ బడా వ్యాపార సంస్థలు విదేశీ సంస్థలకు ప్రభుత్వ భూములు ధారాదత్తం చేశారన్నారు. ప్రభుత్వ అవసరాల కోసం ప్రజల నివాసాల కోసం వినియోగించవలసిన భూములను ఆస్తులను కొల్లగొట్టారన్నారు. కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు అభివృద్ధి పేరుతో దోపిడి వర్గాలకు ప్రజల సొమ్మును దోచిపెట్టిందని, ప్రజలు ఇప్పటికైనా అభివృద్ధి పేరుతో ప్రజల ముందుకు వస్తున్న పాలక వర్గాల ధమన నీతిని, అవినీతి నెగట్టి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నూటికి 93 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు రాజకీయ ఆర్థిక సామాజిక వ్యవస్థను దూరం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బహుజన లెఫ్ట్ ఫ్రంట్ నేతృత్వంలో రాష్ట్రంలో 50కి పైగా సీట్లలో పోటీ చేస్తున్నామని ఇందులో ఎంసీపీఐయూ 26 స్థానాలకు అభ్యర్థులను పోటీ చేస్తుందని ప్రజలు వారిని బలపరిచి చట్టసభలకు పంపి తమకులను సాధింప చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎంసీపీఐ(యూ) శేరిలింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి తుడుం అనిల్‌కుమార్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రజలను ఓట్లు అడగాలంటే ఒక్క ఎంసీపీఐ(యూకి మాత్రమే హక్కు ఉందని ఈ దోపిడీ అవకాశవాద రాజకీయ పార్టీలకు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఎంసీపీఐయూ సామాజికవర్గ ప్రజల శ్రేయస్ కోసం పని చేస్తుందని ఈ నియో జకవర్గంలో గెలిస్తే ప్రభుత్వ భూములను రక్షించి ఇల్లు లేని నిరుపేదలకు భూములు పంచడమే మొదటి కార్యక్రమమని అవినీతి అక్రమ దారులకు తగిన బుద్ధి చెప్పే విధంగా ప్రజల పక్షా నుండి పోరాడుతామని అందుకు శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా ఎల్లవేళలా ప్రజల ముందు ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ కుంభం సుకన్య విఠకారాం నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు మైదం శెట్టి రమేష్, తాండ్ర కళావతి, పి భాగ్యమ్మ పల్లె మురళి, అంగడి పుష్ప, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శివర్గ సభ్యులు ఇ.దశరథ్ నాయక్, ఎల్‌రాజు, కర్ర దానయ్య, గ్రేటర్ సభ్యులు వై రాంబాబు, యన్ గణేష్, డి మధు విమల, డివిజన్ నాయకులు, జి లలిత, గూడ లావణ్య, జి శివాని, డి నరసింహ, తదితరులున్నారు.

విద్యార్థుల చదువుపై శ్రద్ధ చూపాలి



- **ఎంఈఓ హరిచందర్**

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల పోతిరెడ్డి పాఠశాలను మండల విద్యాధికారి హరిచందర్ సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను తరగతి వారీగా, విషయాల వారీగా పరిశీలించి బాగా చదివిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల హాజరును ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులను సంఖ్యను పెంపొందించడానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలుకు సూచించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆంగ్లంలో మాట్లాడాలని గ్రామంలో ప్రయివేటు విద్యాలయాలకు వెళ్లే తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. విద్యార్థుల వర్క్ బుక్కులను నోటు పుస్తకాలను పరిశీలించి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నర్సింలు, పాఠశాల ఉపాధ్యాయులు శివలీల, గ్రామ కార్యదర్శి గోపాల్, గ్రామ పెద్దలు నారాయణ పాల్గొన్నారు.

'పక్కా ఇండ్లు కట్టిస్తాం'





నవతెలంగాణ-కుల్కచర్ల

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇండ్లు లేని నిరుపేదలకు పక్కా ఇండ్లు కట్టిస్తామని డీసీసీ ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, బ్లాక్ బీ అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం అంతారంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రామ్మోహన్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ.. సీఎం కేసీ ఆర్ ఇంటికో ఉద్యోగం ఇస్తానని నిరుద్యోగులను, యువతను మోసం చేశాడని విమర్శించారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీ పథకాలు అమలు చేసి తీరుతుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి టీఆర్ఆర్‌ను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా యువనాయకుడు కుమ్మరి స్వామి, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, కనకం మొగులయ్య కార్యకర్తలున్నారు.

విద్యా రంగ సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ కృషి

- **సభ్యత్వ నమోదులో జిల్లా కార్యదర్శి డాక్టర్ భువనేశ్వరి**





నవతెలంగాణ-శంషాబాద్

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని ఆ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డాక్టర్ బొల్ల భువనేశ్వరి అన్నారు. టీఎస్ యూటీఎఫ్ 2023-24 సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం శంషాబాద్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. సంఘ బలోపేతానికి కృషి చేయడంలో భాగంగా సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ సేకరణా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సభ్యత్వం తీసుకున్న నిధి సేకరణలో పాలుపంచుకున్న ఉపాధ్యాయులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆపత్కాలంలో ఉపాధ్యాయ కుటుంబాలకు అండగా ఉండేందుకు చేపట్టిన ఎఫ్‌డబ్ల్యుఎఫ్ బాండ్లను సంబంధిత ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సురేశ్, మండల ఉపాధ్యక్షులు సదానంద్, కార్యదర్శి కడల శ్రీనివాస్, నాను, సబిత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గెలుపు ఖాయం



- **బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి**



నవతెలంగాణ-కుల్కచర్ల

ఎమ్మెల్యే మహేష్ రెడ్డి రెండవసారి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సేరి రాంరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని మైలమ్మ చెరువు సమీపంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. రెండోసారి మహేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బ్యాంగి శ్రీశైలం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ గుప్తా, మాజీ అధ్యక్షులు సత్తయ్య గౌడ్, కాంగారి ఆంజనేయుల, ప్రధాన కార్యదర్శి జెట్టిగళ్ల వెంకటయ్య, వార్డు సభ్యులు నాగని లక్ష్మి, వెంకట్ రాములు లొడ్డ నరసింహ, చందర్, జంగం సిద్దయ్య, హబీబ్, గోపాల్, సత్తయ్య, లక్ష్మయ్య, సత్తయ్య, జానీ, ఎన్ మహేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ నాగని బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

చాపలగూడెం కుస్మ సముద్రం గ్రామాలలో జోరుగా ప్రచారం....

మండల పరిధిలోని చాపలగూడెంలో సర్పంచ్ గండి లక్ష్మణ్ ఆధ్వర్యంలో కుస్మ సముద్రం గ్రామంలో ప్రసన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.

బీఎస్పీ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ తరపున నామినేషన్ దాఖలు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గం డీఎస్పీ అభ్యర్థి మోహిని చంద్రశేఖర్ ముదిరాజ్ తరపున సోమవారం ఆర్డీవో కార్యాలయంలో బీఎస్పీ నాయకులు నామినేషన్ దాఖలు చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ తాండూర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దొరశేట్టి సత్యమూర్తి, బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు అరుణ్ రాజ్, నియోజకవర్గ ఉప అధ్యక్షులు సొంశెట్టి జగదీశ్వర్, మైనార్టీ జిల్లా నాయకులు అంజాద్ అలీ పాషా, మ్యాతరి ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి గాంధీని గెలిపించుకుందాం



- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

నవతెలంగాణ-మియాపూర్

శేర్లింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీని మూడోసారి గెలిపించుకుందామని మియాపూర్ కార్పొరేటర్ అప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మాక్త మహబుబ్ పేట్, పిఎనగర్, న్యూ కాలనీల నుండి బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీలకి చెందిన నాయకులు, కార్యకర్తలను కండువను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ మియాపూర్ డివిజన్‌ను ఎంతగానో అభివృద్ధి చేశామని ఆరెకపూడి గాంధీ ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, మియాపూర్ డివిజన్ అధ్యక్షులు బిఎస్, ఎన్, కిరణ్ యాదవ్, నాయకులు మర్రపు గంగాధర్ రావు, మాధవరం గోపాల్ రావు, సురేష్ ముదిరాజ్, నాగరాజ్, క్రాంతిగౌడ్, చిన్న రాజేష్, శ్రీశైలం, తిమ్మరాజు, ప్రభాకర్, సుధాకర్, నెహ్రూ నాయక్, వెంకటమ్మ, మల్లేష్, పద్మ, శ్రావణి, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



- కాంగ్రెస్‌లో చేరిన మలేపల్లి బీఆర్ఎస్ నాయకులు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-దోమ

మండల పరిధిలోని మల్లేపల్లిలో మండలాధ్యక్షుడు మాలి విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు నాయకులు జోగు నరసింహులు, బోయిని పెద్ద చెన్నయ్య, బోయిని నర్సింలు, బోయిని పులినర్సింలు, నందు, మైసమ్మోల్ల యాదయ్య, మైసమ్మోళ్ల మొగులయ్య, వెంకటపురం రాములు, పులుకుంట పెద్ద మల్లయ్య, గడ్డు శ్రీను, చిన్న భీమయ్య, బోయిని నర్సింలు, విస్లావత్ దేవీ రామ్, దొడ్ల రాజు, జంబిలి కళ్యాణ్, నాయకులు కార్యకర్తలు 30 మంది కాంగ్రెస్ అభ్యర్థి, డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు యాదవ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, రమేష్ గౌడ్, చేన్న కిష్టయ్య, నర్సింహులు, వెంకటయ్య, మొగలయ్య గౌడ్, మాజీ సర్పంచ్ మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి



- పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి

నవతెలంగాణ-పరిగి



అభివృద్ధికి పట్టం కట్టండి అని ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి అన్నారు. సోమవారం పరిగి పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. 70 ఏండ్లలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని సీఎం కేసీఆర్ 10 ఏండ్లలో చేసి చూయిం చాడన్నారు. ప్రతి గడపకూ ఏదో రకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రజాధరణ పొందుతున్నాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డ..రోహిత్ రెడ్డి సల్లంగ ఉండు

- గ్రామ గ్రామానా ఎమ్మెల్యే అభ్యర్థి పైలెట్‌కు జనం బ్రహ్మరథం
- కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మిగిలేది కన్నీళ్లే

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి





నవతెలంగాణ-యాలాల

'బిడ్డ రోహిత్ రెడ్డి సల్లంగా ఉండు.. అధైర్య పడకు మరోసారి తాండూరు గడ్డపై బంపర్ మెజారి టీతో గెలుపు నీదే' అంటూ యాలాల మండల ప్రజలు, రైతులు, మహిళలు, కొండంత ధైర్యం ఇచ్చి ఆశీర్వదించారు. సోమవారం మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా రోహిత్ రెడ్డి పర్యటించారు. జుంటిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పైలట్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జుంటిపల్లి, పగిడిపల్లి, రేళ్ళ గడ్డ తండా, బండమీదిపల్లి, తిమ్మాయిపల్లి, దౌలాపూర్, తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడారు. గ్రామ గ్రామాన పైలెట్ రోహిత్ రెడ్డికి జనం బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కన్నీళ్లే మిగులుతాయని, గులాబీ పార్టీకి ఓటు వేస్తే సాగు, తాగునీరు, నిరంతరం అందుబాటులో ఉంటాయని గుర్తు చేశారు. ద్రోహులంతా ఏకమై రాష్ట్రంలో రాక్షస రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునుపెన్నడూ లేని విధంగా తాండూరు గడ్డపై నీచ రాజకీయాలను కాంగ్రెస్ తెరమీద తెస్తుందని వ్యాఖ్యానించారు. ఆశీర్వదించి మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే తాండూరు నియోజకవర్గం మరింత అభివద్ధి పథంలో తీసుకెళ్తానని భరోసా కల్పించారు. కార్యక్రమాలలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, తాండూర్ ఏఎంసీ మాజీ చైర్మన్ విఠల్ నాయక్, జడ్పీటీసీ సభ్యులు సంధ్యారాణి, రాష్ట్ర బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి కరణం పురుషోత్తమరావు, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ వడ్డే రాములు, జిల్లా కోఆప్షన్ సభ్యుల సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా, వైస్ ఎంపీపీ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధులపై నిర్లక్ష్యం

- తీగ లాగితే డొంక అంతా కదిలింది
- 'అంతా నా ఇష్టం'లా వ్యవహరిస్తున్న దోమ ప్రభుత్వ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రావ్





నవతెలంగాణ-దోమ

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ రావ్ కొన్ని రోజులుగా విధులకు గైర్హాజరు అవుతూ కుల్కచర్ల మండల కేంద్రంలో హరిడెక్కర్ క్లినిక్ అనే ప్రభుత్వ అనుమతి లేని ఆస్పత్రిని నడిపిస్తూ రోగుల వద్ద నుండి డబ్బులు సంపాదించుకుంటున్నాడు. కొన్ని రోజుల క్రితం మాణిక్యా నాయక్ చేతి నొప్పి కారణంగా హరి డెక్కర్ క్లినిక్‌ను సంప్రదించగా ఆస్పత్రిలో అనుభవం లేని వైద్యుల వైద్యం కారణంగా తన చేతు లేవలేని పరిస్థితి నెలకొంది. మరల తన భార్యతో కలిసి హరి డెక్కర్ ఆస్పత్రిలో సంప్రదించగా పొంతన లేని సమాధానాలు ఇస్తున్నారని మాణిక్యా నాయక్ వాపోయారు. విషయమై తీగ కుల్కచర్లలో లాగితే డొంక దోమలో ప్రభుత్వ ఆస్పత్రిలో కదిలింది. దోమలోని ప్రభుత్వ ఆస్పత్రిలో హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రావ్ ప్రభుత్వ వృత్తిలో నియామకమై అటు వృత్తికి న్యాయం చేయక, అనుమతి లేని ఆస్పత్రిలో ఇటు రోగులకు న్యాయం చేయక రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతు, డబ్బులు దండుకుంటున్నాడని మండల ప్రజలు అంటున్నారు. దోమ మండల వైద్యాధికారి వివరణ కోరగా దోమ మండలంలో ఇన్‌చార్జీ వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పై అధికారులు ఆదేశాల మేరకు దోమ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రావ్‌పై చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారి విద్యప్రియ తెలిపారు.

నన్ను గెలిపించండి మీకు అండగా ఉంటా



- ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దేముల్

'నన్ను గెలిపించండి మీకు అండగా ఉంటా' అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండపల్లి, రుద్రారం, ఊరెంటి తాండ, బాయిమీది తండా, రాంసింగ్ తాండ, పాషాపూర్, రచ్చకట్ట తండా, ఓమ్లా నాయక్ తాండ, జయంరాం తాండ, తట్టేపల్లి, నాగులపల్లి, గోపాల్ పూర్, తింసాన్ పల్లి, అడ్కిచర్ల, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ...ఓటు వేసే ఓటర్లు ఎవరికీ భయపడకుండా చేతు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు మరమ్మతులకు గురవుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెడ్పీటీసీ ధారాసింగ్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి అధికార ప్రతినిధి కల్వ సుజాత, మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్, మాజీ డీసీసీబీ చైర్మన్ తట్టేపల్లి సొసైటి చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు లోంక నర్సింలు, వైస్ ఎంపీపీ మధులత, మండలాధ్యక్షులు గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మాజీ మండలాధ్యక్షులు నారాయణరెడ్డి, మాజీ మండల ఎంపీపీ వాణిశ్రీ, తాండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, వివిధ గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలి

- బంట్వారం ఎస్ఐ ఆనంద్ కుమార్



నవతెలంగాణ-బంట్వారం

మండల పరిధిలోని బంట్వారం, తొర్మామిడి, రొంపల్లీ గ్రామాల్లో సోమవారం కేంద్ర బలగాలతో దరుర్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. వారు మాట్లాడుతూ... రాబోయే ఎన్నిక దృష్యా శాంతి భద్రతలకు విఘాతం కలిగిం చకుండా ఉండేందుకు, ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకావాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

ఘనంగా 'దీపావళి మిలాన్' వేడుకలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

భారతదేశంలో అతిపెద్ద రీజనల్ ఈవెంట్ అసోసియేషన్ తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ తెలంగాణ ఈవెంట్ ఫెసిలిటేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అలంకృత రిసార్ట్‌లో కలశ్‌ఫైన్ జ్యువెల్స్ సహకారంతో 'దీపావళి మిలన్' నిర్వహించారు. ఈవెంట్‌కు అలంకృత రిసార్ట్‌తో అసోసియేట్ స్పాన్సర్‌లుగా సెలెబ్రానో ఈవెంట్స్, ది హామ్లెట్ లగ్జరీ రిసార్ట్ వ్యవహరించాయి. అసోసియేషన్ నుంచి అనేక ఫ్యామిలీలు ఈ ఈవెంట్‌కు విచ్చేశాయి. తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ అధ్యక్షుడు ఆళ్ల బలరాం బాబు మాట్లాడుతూ స్నేహం, బంధుత్వం, వ్యాపార సంబంధాలను పెంపొందించడానికి వార్షిక దీపావళి మిలన్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినోద కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ దీపావళి మిలాన్లో భాగంగా అనేక బహుమతులను సభ్యులకు అందజేశారు. అర కేజీ వెండి వెడ్డింగ్ ప్లానింగ్ కంపెనీ పింక్ పగ్డి స్పాన్సర్ చేసింది. ఈ వెండిని పవన్ గెలుచుకున్నారు. ప్రీమియం వెడ్డింగ్ డిజైన్ కంపెనీ రాజాస్పాన్సర్ చేసిన ఓవెన్‌లు, మిక్సర్ గ్రైండర్లు, కాఫీ మేకర్‌లు, రైస్ కుక్కర్లు సభ్యులు గెలుచుకున్నారు. హాలీడేజెడ్.కామ్ ఉచిత విమాన టిక్కెట్లను స్పాన్సర్ చేసింది. వీటిని బంపర్ తంబోలా విజేతలకు గోవాలో బస ఏర్పాటు చేయనుంది. పట్టణం లోని ప్రముఖ క్యాటరింగ్ కంపెనీలలో ఒకటైన వీ క్యాటరింగ్ బఫేను ఏర్పాటు చేసింది. ఇక్కడ వివిధ రైడ్‌లు, గేమ్‌లతో కూడిన ప్రత్యేక పిల్లల జోన్ కూడా ఏర్పాటు చేశారు. టీసీఈఐ సభ్యులు స్పాన్సర్ చేసిన రిటర్న్ గిఫ్ట్‌లు అతిథులకు అందజేశారు. టీఈఎఫ్‌ఏ జాయింట్ సెక్రటరీ కన్వీనర్ అజ్మత్ అలీ, టీసీఈఐ జనరల్ సెక్రటరీ రవి బురా, టీఈఎఫ్‌ఏ అధ్యక్షుడు మనోజ్ ఇనాని, కార్యదర్శి సందీప్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి నన్ను ఆశీర్వదించండి

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆనంద్



నవతెలంగాణ-బంట్వారం

మరో సారి నన్ను ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆనంద్ అన్నారు. మండల పరిధిలోని నూర్లాపూర్, సుల్తాన్‌పూర్, యాచారం, మాలసోమరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ ప్రజలకు సంపూర్ణ న్యాయం చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాలసోమారం మాజీ సర్పంచ్ ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో మర్పల్లీ వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ దుర్గం చెరువు మల్లేశం, పార్టీ మండలాధ్యక్షులు రాములు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ రాంచంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్, రైతుబంధు మండలాధ్యక్షులు ఖాజాపాషా, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆల్లపురం శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'హైలెట్' సతీమణి ప్రచారం హైలైట్

- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి భార్యకు జన నీరాజనం





నవతెలంగాణ-తాండూరు

ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ప్రచారంలో హైలైట్‌గా నిలుస్తున్నారు. తనదైన శైలిలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతు న్నారు. తాండూరు నియోజ కవర్గంలోని వివిధ మండలాలతో పాటు పట్టణంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం జననీరాజనం పడ తున్నారు. మున్సిపల్ పరిధిలోని ఆయావార్డులో గడప గడపకూ వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం చేస్తూ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకుంటున్నారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని 1వవార్డులో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఎమ్మెల్యేని ఆశీ ర్వదించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దీపా నర్సింలు, ఫ్లోర్ లీడర్ శోభారాణి, కౌన్సిలర్ సం గీత ఠాకుర్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమలళా, అనిత నాయకులు రాజ న్‌గౌడ్, కృష్ణ, సిరి యాదవ్, అనంత రెడ్డి, రమేష్, వెంకట్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

సోమవారం రెండు నామినేషన్‌లు దాఖలు



నవతెలంగాణ-పరిగి

పరిగి పట్టణ కేంద్రంలోని ఆర్వో కార్యాలయంలో సోమవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. తెలంగాణ రాజ్యసమితి నుండి కుమ్మరిపల్లి లాలయ్య, మారుతి కిరణ్ బూనేటి ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు అందజేశారు.

కేసీఆర్ బీమా ప్రతి ఇంటా ధీమా





- పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి భార్య కొప్పుల ప్రతిమారెడ్డి

నవతెలంగాణ-దోమ

కసీఆర్ బీమా ప్రతి ఇంటా దీమా అని పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి భార్య కొప్పుల ప్రతిమారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఐనపూర్‌లో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి భార్య ప్రతిమారెడ్డి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు వివిధ గ్రామాల్లో ప్రతి గడపగడపకూ తిరుగుతూ ఓటర్లను ప్రేమానురాగాలతో పలకరిస్తూ గ్రామాలు అభివృద్ధి పథంలో మరింత ముందుకు పోవడానికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఆశీర్వదించండని ప్రతిమారెడ్డి ఓటర్లను కోరారు. సీఎం కేసీఆర్ ప్రజలకు మెరుగైన పథకాలను అందిస్తున్నాడని ప్రజలకు అవగాహన కల్పించారు. మహేష్ రెడ్డి మరోమారు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గార్లపల్లి మల్లేషం, గ్రామాధ్యక్షులు రుక్మయ్య గౌడ్, మహిళలు, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.మల్లేష్, బహిష్కరణ

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్‌రాములు

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

సీపీఐ(ఎం) నియమాలు,నిబంధనకు వ్యతిరేకంగా వ్యవరించినందున సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా పనిచేసిన పి.మల్లేష్‌ను, సీపీఐ(ఎం) సభ్యుడు అయినా ఎస్.రవిని సీపీఐ(ఎం) ప్రాథమిక సభ్యత్వం రద్దు చేస్తూ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకట్ రాములు ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ..2 ఏండ్లుగా పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ, పార్టీ అభివృద్ధికి ఆటంకంగా మారినందున అతను ఇలాంటి చర్యలు తీసుకున్నారని తెలిపారు. సోమవారం వికారాబాద్ సీపీఐ(ఎం) కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, ఆర్. మహిపాల్ పాల్గొన్నారు.

నల్లగండ్లలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్లలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరేకపూడి గాంధీకి ఓటు వేయాలని కోరుతూ.. గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు నాయక్, డివిజన్ మాజీ ప్రెసిడెంట్ చెన్నం రాజు, గ్రంథాలయ చైర్మన్ గణేష్ ముదిరాజ్, వార్డ్ మెంబర్లు రాగం జంగయ్య యాదవ్, సతీష్, నరేష్, అంజమ్మ, ఏరియా కమిటీ సభ్యులు శంకరి రాజు ముదిరాజ్, జగదీశ్, సీనియర్ నాయకులు విజయ్ భాస్కర్ రెడ్డి, నారాయణ, రమేష్ గౌడ్, అనిల్, సత్యనారాయణ, జగదీశ్, శామ్లెట్ శ్రీనివాస్, విజయలక్ష్మి, భికపతి, దేవరకొండ అనిల్, విష్ణు, సలావుద్దీన్, అజ్‌మత్, రాజేందర్, నాగేష్, ఖాదర్‌ఖాన్, మక్ బూల్, తిరుమల్లేష్, బాబు, సుధాకర్, శ్రీను, దయాకర్, అర్జున్, కల్పన, బాలమణి, నీరజ, పద్మ, మాధవి, కుమారి, రేణుక, రాజేశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహేష్ రెడ్డి గెలవాలని పూజలు



నవతెలంగాణ-కుల్కచర్ల

మండలం కుస్మసముద్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని పరిగి నియోజకవర్గంలో మహేష్ రెడ్డి గెలవాలని మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని సోమవారం ఎంపీటీసీల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గందె రాజప్ప, బీఆర్ఎస్ యువ నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రసన్న ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. మహేష్‌రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలపేతానికి కృషి చేస్తాం



- మాజీ సర్పంచ్ సాయిలు, ఉపసర్పంచ్ రమేష్

నవతెలంగాణ-తాండూరు రూరల్

కాంగ్రెస్ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని మాజీ సర్పంచ్ సాయిలు ఉప సర్పంచ్ రమేష్. అన్నారు సోమవారం తాండూరు మండలం బిజ్వార్‌లో కాంగ్రెస్ ఆఫీసును కార్యకర్తలతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ..కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, కార్యకర్తలు ఉన్నారు.



రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్‌దే

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి
- బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్సే గెలుస్తుందని ముఖ్యమంత్రి కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్, రైతు బీమా రైతు బంధు, దళిత బంధు బీసీ బంధు మైనార్టీ బంధు పథకాలతో కేసీఆర్ పేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా మారాడని ఆయన చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు యువతీ యువకులు డప్పుల దరువులతో బతుకమ్మలు ఆడుతూ ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా వివిధ పార్టీల నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గోరటి శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీలో ఉద్యోగాల ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గల కేజీబీవీలో ఉద్యోగాల ఖాళీలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి శారదా ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక కేజీబీవీ పాఠశాలలో 4 ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని అన్నారు. వంట మనిషి సహాయకురాలు, స్వీపర్, స్కావెంజర్ ఖాళీలకు విద్యా అర్హత ఏడవ తరగతి పాసై ఉండాలని, అలాగే నైట్ వాచ్ ఉమెన్‌కు విద్యార్హత పదవ తరగతి పాసై 45 సంవత్సరాల వయసులోపు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించుకుంటాం

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నరసింహ
- ఖానాపూర్ లో ఇంటింటి ప్రచారం ప్రారంభం

నవతెలంగాణ-గండిపేట్



వచ్చే శాసనసభ ఎన్నికల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్ గౌడ్‌ను తిరిగి గెలిపించు కుంటామని గండిపేట్ మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ అన్నారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీలోని ఖానాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన అభివృద్ధితోనే తిరిగి మరోసారి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులు చేసినట్టు తెలిపారు. నాలుగో సారి బీఆర్ఎస్ అభ్యర్థి ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తలారి మల్లేష్, విండో చైర్మన్ తోల్కత్త కృష్ణ, నాయకులు బిక్షపతి, సాయి,కార్యకర్తలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- కసిరెడ్డి నారాయణరెడ్డి, బాలాజీ సింగ్, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- కడ్తాల్ సమీపంలో నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీల సమావేశం

నవతెలంగాణ-ఆమనగల్

సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పర్చాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రం సమీపంలో ఉన్న ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో సోమవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి బూత్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆదిశగా ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని వారు చెప్పుకొచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన కసిరెడ్డి

సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తదితరులుతో కలిసి సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి పట్టణంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అంతకు ముందు ఆయన కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ ఆలయంతో పాటు కల్వకుర్తి పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా స్థానిక మైనారిటీ నాయకులతో కలిసి కల్వకుర్తి పట్టణంలో ఉన్న రుక్మొద్దీన్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై చేరికలు

కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అందులో భాగంగా వైఎస్ఆర్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. సోమవారం ఆమనగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 400 మంది వైఎస్ఆర్‌టీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరినట్టు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో కసిరెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలుపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ గూటికి ముత్తోజు విక్రమ్

మండలంలోని ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతు సమన్వయ కమిటీ గ్రామ అధ్యక్షులు ముత్తోజు విక్రమ్, ఉపాధ్యక్షులు వెంకటరమణ కాంగ్రెస్ గూటికి చేరారు. సోమవారం ఆమనగల్ పట్టణంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజశేఖర్ ఆధ్వర్యంలో కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో విక్రమ్, వెంకటరమణ కాంగ్రెస్ లో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని చెప్పారు.



చిన్ననాటి మిత్రుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన రేడియోల ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1991-92 బ్యాచ్‌కు అతని చిన్ననాటి మిత్రులు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తమవంతు తక్షణ సహాయంగా మిత్రుని కుటుంబానికి రూ.1,02,000లు అందజేశారు. అదేవిధంగా తమ క్లాస్ మేట్ శ్రీనివాస్ కుమారుడు ప్రశాంత్, కూతుర్లు సిరి, లక్ష్మీ ప్రసన్నలను అన్నివిధాలా ఆదుకుంటామని శ్రీను భార్య ప్రభావతికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో శ్రీను క్లాస్ మేట్స్ ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ (టీపీసీసీ కార్యవర్గ సభ్యులు), చాట్ల వెంకటేష్, యం.డి.జహంగీర్ అలి, గంప శ్రీనివాస్ గుప్తా, రమేష్ గౌడ్, రాఘవేందర్, శేఖర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే



- అభివృద్ధిని చూసి పట్టం కట్టండి
- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహేశ్వరం

గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతోందని గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సోమవారం మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడలో గిరిజన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. మంత్రికి మద్దతుగా జరిగిన ఎన్నికల సభలో గిరిజనులు మంత్రులకు భారీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూసారని, కానీ వారిని ఇప్పటి వరకూ పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు



ఆత్మగౌరవం పెంపొందించేలా కృషి చేశారని తెలిపారు. వారికి పోడు భూములకు పట్టాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు. రైతుబంధు ఎకరాకు రూ. 16 వేలను త్వరలోనే అందించనున్నట్టు వెల్లడించారు. సేవాలల్ భవనానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి రూ. 2 కోట్లు ఇచ్చారని ఆమె తెలిపారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. నియోజక వర్గమే ధ్యేయంగా ఆహర్నిశలు కృషి చేస్తున్న సబితా ఇంద్రారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఆనంతరం మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో గిరిజనులకు స్వయం పాలనను అందించిన ఘనత సీఎం కేసీఆర్ దక్కుతుందన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలని ఆమె కోరారు. గిరిజన తండాలలో రోడ్లు, తాగునీటి వసతులు కల్పించామన్నారు. తండాల్లో గ్రామ పంచాయతీ భవనాలను పక్కా నిర్మిస్తున్నామని తెలిపారు. నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న తనకు మరోసారి గెలిపించి సేవ చేసే భాగ్యం కలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, తుక్కుగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు బాదావత్ రవినాయక్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్, ఎస్టీసెల్ నియోజవర్గం అధ్యక్షుడు లాచ్చానాయక్, బీసీసెల్ నియోజక వర్గం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కందుకూరు జడ్పీటీసీ జంగారెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూన యాదయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, తుక్కుగూడ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్య, ఎస్సీ,ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నర్సిహ్మా, నియోజకవర్గం ఉపాధ్యక్షులు హనుమగల్ల చంద్రయ్య, లక్ష్మీనర్సింహారెడ్డి, నియోజకవర్గం కార్యదర్శి గుండెమోని అంజయ్య ముదిరాజ్, సర్పంచ్ల సంఘం అధ్యక్షులు థామస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు సామ్యూల్ రాజు సర్పంచ్లు శివరాజునాయక్, సాలిబీదానాయక్, మోతిలాల్ నాయక్, దేవుల నాయక్, మెగావత్ రాజ నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు అంగోతు గోపాల్‌నాయక్, నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కందిరమేశ్, మంత్రి రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పట్టం కట్టాలి



- నార్సింగిలో ప్రచారం ప్రారంభం
- కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్

నవతెలంగాణ-గండిపేట్

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చిత్తుగా ఓడిస్తూ కాంగ్రెస్కు పట్టం కట్టాలని అభ్యర్థి కస్తూరి నరేందర్ పిలుపునిచ్చారు. సోమవారం నార్సింగి మున్సిపాలిటీలో మండల అధ్యక్షులు అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని ప్రారంభించారు. నార్సింగి గురుకుల పాఠశాల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అశక్ యాదవ్, అభ్యర్థి నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమన్నారు ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధిని విస్మరిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలను రాజేంద్రనగర్ గడ్డ పైన లేకుండా చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన గ్యారెంటీలతో ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎనిమిదో వార్డులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి నరేందర్‌కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సర్కార్ దళిత బంధు డబుల్ బెడ్ రూమ్ బీసీబంధు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.





బైరాగి గూడలో కాంగ్రెస్ ప్రచారం


బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గంధం గూడ, బైరాగి గూడా గ్రామాలతో పాటు ఆల్ కాలనీలో కాంగ్రెస్ తరపున ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపించాలంటూ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కస్తూరి నరేందర్‌ను గెలిపిస్తే ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇలాంటి అభివృద్ధికి నోచు కోలేదన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దపులి కృష్ణ, వినోద్ కుమార్, వేణు గౌడ్ ,రాము, కిరణ్ కుమార్ ,శ్రావణ్ కుమార్ ,సునీల్ కుమార్, అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ గంగయ్య , గిరిధర్ రెడ్డి, మహేందర్ గౌడ్నరేందర్, శ్రీనివాస్, జల్లి వెంకటేష్ ,కిరణ్ కుమార్, కొరివి గణేష్ ,తలారి ప్రేమ్ కుమార్, పొగాకు పిఎస్ కుమార్, నవీన్ కుమార్, భోగాల శ్రీనివాస్, సాయిరాం దేవేందర్, ప్రభు, గాంధీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర వెలకట్టలేనిది

- కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్ నగర్

దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర వెలకట్టలేనిదని షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని చౌదమ్మగుట్ట తాండ, ఎర్రబిడుసు తాండ, రాయికల్, జోగమ్మ గూడా, రామేశ్వరం, రామేశ్వరం తండా, విట్యాల, అన్నారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ గ్రామాలలో పార్టీలో చేరిన వారికి వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని తెలిపారు. అలాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఆరు గ్యారంటీ పథకాల వలన తెలంగాణ ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బాలరాజ్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు రాకేష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ అరుణ వెంకట రెడ్డి,శ్రీశైలం,రాయికల్ శ్రీనివాస్,వార్డు సభ్యులు యాదగిరి,చిల్కమర్రి రవీందర్ రెడ్డి,కర్రె రమేష్, కండ్ల పల్లి నర్సింలు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి చేసే నాయకులను గెలిపించాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

నవతెలంగాణ-షాద్‌నగర్

జిల్లాలో మెజారిటీ స్థానాలు బీజేపీ కైవాసం చేసుకుంటుందని, జిల్లాలో ఎనిమిది స్థానాల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు ఇచ్చామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహరెడ్డి అన్నారు. సోమవారం ఏబి మినీ కన్వెన్షన్ హాల్లో షాద్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహరెడ్డి మాట్లాడుతూ బీజేపీలో కష్టపడే వారికి సముచిత స్థానం ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలను పక్కనబెట్టె వారిని పార్టీ కూడా పక్కన పెడుతుందని వివరించారు. నేను కూడా ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశించి బంగపడ్డానని, టికెట్ ఇవ్వనంతా మాత్రాన పార్టీ మారడం సరైన పద్ధతి కాదని అన్నారు. షాద్ నగర్ ఎన్నికల ప్రచారానికి కేంద్రం నుండి ప్రముఖులు వస్తారని వివరించారు. నేడు ఎల్ బి స్టేడియంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. అలాగే ఈ నెల 11 వ తేదీ పరేడ్ గ్రౌండ్ లో షెడ్యూల్ కులలతో భారీ బహిరంగ సభ ఉంటుందని వివరించారు. రెండు సార్లు మోడీ పర్యటన అనంతరం బిజెపి పార్టీలో చాలా మార్పులు జరుగుతాయని తెలిపారు. షాద్ నగర్ అసెంబ్లీలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై సస్పెన్షన్ విధిస్తున్నట్టు తెలిపారు. కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ అప్ప, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇస్నాతీ శ్రీనివాస్, సీనియర్ యువ నాయకుడు ఆకుల ప్రదీప్ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేపల్లి అశోక్ గౌడ్, కమ్మరి భూపాలాచారి, కక్కునూరు వెంకటేష్ గుప్తా, అమడపురం నరసింహ గౌడ్, కురుమయ్య, మఠం రిషికేష్, డాక్టర్ ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలి'

నవతెలంగాణ-గండిపేట్



ఎన్నికల్లో తిరిగి ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలంటూ నార్సింగి చైర్‌పర్సన్ రేఖ యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం నార్సింగ్ మున్సిపాలిటీలోని గౌలిదొడ్డి గ్రామంలో బీఆర్ఎస్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపిస్తాయన్నారు. ప్రజా సమస్యలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వయంగా తెలుసుకొని పరిష్కరించినట్టు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరగాలంటే ప్రకాష్ గౌడ్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి ,వంశీకష్ణ, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వివిధ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి మద్దతుగా సోమవారం ఖానాపూర్ గ్రామ నివాసంలో అంతారం, తలకొండపల్లి, గట్టుఇప్పలపల్లి గ్రామాల చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువకులు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కల్వకుర్తి నియోజకవర్గంలో నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిపి రఘురాములు,రెణురెడ్డి, వజ్రం సేట్,గణేష్ మల్లేష్, జంగయ్య రమేష్ ,లక్ష్మయ్య , మహేష్, మల్లేష్ , సురేష్, సుదర్శన్, శ్రీరాములు ,మల్లేష్, బాలకష్ణయ్య, ఉపేందర్, మహేష్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలి

నవతెలంగాణ-తలకొండపల్లి



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని సతీమణి మాధవి రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ప్రతిష్మాత్మకంగా చేపట్టినటువంటి మేనిఫెస్టో 6 గ్యారంటీలను ప్రతి ఇంటికి చేరే విధంగా గడప గడపకు తీసుకెళ్లాలని తెలిపారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తలకొండపపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ డీసీసీ, ఎన్ ఎస్‌యుఐ, మైనారిటీ సెల్, సోషల్ మీడియా, ఎస్సీ సెల్,సేవాదళ్, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, సింగల్ విండో డైరెక్టర్లు, గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్ త్రిపుర గవర్నర్ ను సన్మానించారు. సోమవారం కల్వకుర్తి పట్టణంతో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో సన్మానించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటేస్తే కష్టాలు తప్పవు

- చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేస్తే కష్టాలు తప్పవని చేవెళ్ల గ్రామ సర్పంచ్ బండారు శైలజ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ఈర్లపల్లి, ఎనికేపల్లి, మీర్జాగూడ, చన్‌వల్లి బస్తేపూర్ దామరగిద్ద తదితర గ్రామాల్లోని కాలనీ లలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథ కాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజులు కాంగ్రెస్ కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ అధ్యక్షులు చింపుల సత్యనారాయణరెడ్డి, ఈర్లపల్లి సర్పంచ్ ముత్తంగి రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, పార్టీ మండలాధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు దవల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, నర్సింలు, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, పెంటయ్య గౌడ్, చేవెళ్ల మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ గుడుపల్లి పెంటారెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతారెడ్డి, మహిళ మండల ప్రధాన కార్యదర్శి సరిత, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, వార్డు సభ్యులు మల్లారి మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారి వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, నాయకులు దుర్గ ప్రసాద్, ప్రభాకర్, పాండు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



- బీఆర్ఎస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, వర్తవత్ రాజు నాయక్
- నందివనపర్తిలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-యాచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, వర్తవత్ రాజు నాయక్ లు కార్యకర్తలను కోరారు. సోమవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని వారు ప్రారంభించారు. అనంతరం సంక్షేమ పథకాలపై ఇంటింటి తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామాలన్నీ ప్రగతి పథంలో నడుస్తున్నాయని తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం పనిచేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క పేద కుటుంబానికి అందుతున్నాయని వివరించారు. ప్రజలంతా సంక్షేమానికే మరోసారి పట్టం కట్టాలని వారు కోరారు. నాలుగో సారి ఎమ్మెల్యే గెలుపు తథ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండాపురం శ్రీశైలం, నూకం శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగించుకోవాలి

- పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్



నవతెలంగాణ-కందుకూరు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం కార్యా లయం ఆవరణలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం ఏ గ్రేడుకు రూ. 2,203లు, రెండవ గ్రేడ్‌కు రూ.2,183లు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైఎస్ చైర్మన్ విజేందర్ రెడ్డి, డైరెక్టర్లు శేఖర్ రెడ్డి, నరసింహ, అంజమ్మ, గౌర వెంకటేష్, యశోద, చంద్రనాయక్, పొట్టి ఆనంద్, కార్యదర్శి నిమ్మ యాదిరెడ్డి, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి విరాళం



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని చింతపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థి వ్యాపారవేత్త మహమ్మద్ సమ్మద్ రూ.10 వేలను విరాళంగా అందజేశారు. సోమవారం పూర్వ విద్యార్థి పాఠశాలను సందర్శించి తన స్కూలు బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో చదువుకున్న వారంతా అభివృద్ధికి సహకరించేందుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం అతనికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు హుమేరా బేగం, పాఠశాల చైర్మన్ భిక్షపతి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సురేష్, భాగ్య జ్యోతి, సుజాత, అరుణ జ్యోతి, మహమ్మద్ సాబేర్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశ్రీ కి డాక్టరేట్ అవార్డు

నవతెలంగాణ-ఆమనగల్

రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఉమెన్స్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఎన్.జయశ్రీ కి డాక్టరేట్ అవార్డు లభించింది. ఆమనగల్ మీర్ పేట్ ప్రాంతానికి చెందిన జయశ్రీ విద్యుత్ వినియోగం ఆదాపై ఉస్మానియా యూనివర్సిటీలో డీన్ రాఘవేంద్ర శర్మ పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గాను ఆమెకు డాక్టరేట్ లభించినట్లు జయశ్రీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈమేరకు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ రవీం దర్, టీఈఏ చెంతన్ నారాయణన్ జయశ్రీకి డాక్టరేట్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టరేట్ అవార్డు అందుకున్న జయశ్రీని స్థానిక నాయకులు, పలువురు మేధావులు అభినందించారు.



అభివృద్ధి, సంక్షేమ పథకాలే సబితమ్మను గెలిపిస్తాయి



- బీఆర్ఎస్ వైపే ప్రజలు
- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

నవతెలంగాణ-కందుకూరు

అభివృద్ధి, సంక్షేమ పథకాలే మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రెడ్డి నీ గెలిపిస్తాయని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సబితాఇంద్రారెడ్డినీ అత్యధిక మెజా రిటీతో గెలిపిం చాలని కోరుతూ కందుకూర్ మండలం లోని బాచుపల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సబితమ్మ గెలుపు ఎప్పుడో ఖాయమైందనీ, కేవలం మెజార్టీ కోసమే తమ తపన అని అన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో కందుకూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశామని, రాబోయే ఐదేండ్లలో మరింత అభివృద్ధి చేసి కందుకూరు ప్రాంతాన్ని మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్తామన్నారు. రాబోయే రోజుల్లో కందు కూరు వరకు మెట్రో రైలు, మెడికల్ కళాశాల ఏర్పాటు కాబోతున్నాయని తెలిపారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాట లను ప్రజలు నమ్మొద్దని సూచించారు. నిరంతరం ప్రజా సేవ చేస్తున్న సబితమ్మ కారు గుర్తుపైన ఓటు వేసి అత్య ధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ సురేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు నర్సింహా, యూత్ అధ్యక్షులు నరేష్, కత్తుల వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం



నవతెలంగాణ-యాచారం

యాచారం మండల కేంద్రంలో ఉన్న డీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల దయానందగౌడ్ హాజరయ్యారు. అనంతరం ఎన్నికల ప్రచారంపై పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఫార్మాసిటీ రద్దు గురించి తాను ఎంత దూరమైనా వెళ్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎన్నికల ఇన్‌చార్జి డాక్టర్ సందీప్ సాహెబ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష, రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్, నాయకులు బోసుపల్లి ప్రతాప్, పోరెడ్డి అర్జున్ రెడ్డి, బీజేపీ మండలాధ్యక్షులు తాండ్ర రవీందర్, యాదగిరిరెడ్డి, నాగని యాదయ్య, గోగికర్ రమేష్, రాయకంటి విజయ్ కుమార్, ముంత జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మీలో ఒకడిగా ఆశీర్వదించండి

- బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి

నవతెలంగాణ-ఆమనగల్

మీలో ఒకడిగా ఆదరించి ఆశీర్వదిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సమయంలోనే ఓట్ల కోసం కనిపించే నాయకుల్లా కాకుండా ఎల్లప్పుడూ అందుబాటులో మీ మధ్యనే ఉండే తనను ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం



కల్పించాలని వేడుకున్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారం కోసం వివిధ రూపాల్లో 35 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటాలు చేస్తున్న తనను ఆదరించాలని ఆయన పేర్కొన్నారు. గతంలో రెండుసార్లు అతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ ప్రస్తుత ఎన్నికల్లో తనను ఆశీర్వదించి అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను ప్రధేయ పడ్డారు. కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు కండె హరి ప్రసాద్, బీజేపీ తాలూకా కోకన్వీనర్ గోరటి నర్సింహ, నాయకులు కేకే శ్రీను ముదిరాజ్, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్ సింగ్, మాన్య నాయక్, రాందాస్ నాయక్, వీరయ్య, రెడ్యా నాయక్, సాయిలాల్ నాయక్, రవి రాథోడ్, జంగం వెంకటేష్, జనిగెల గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తా



- కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి
- బీజేపీలో 150మంది చేరిక

నవతెలంగాణ-కుల్కచర్ల

బీజేపీని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తామని పరిగి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ బూనేటి అన్నారు. సోమవారం మండలం ముజాహిద్‌పూర్, అల్లాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కాంగ్రెస్‌ల నుండి 150 మంది యువకులు మండల పార్టీ అధ్యక్షులు గాదెమహిపాల్ ముదిరాజ్, పోమాల నరేష్, చాపల శ్రీనివాస్, రాకేష్ ఆధ్వర్యంలో మారుతి కిరణ్ బూనేటి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాటన్‌పల్లి అంజిలయ్య, బీజేపీ పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, జిల్లా కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు, మోనాచారి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు బోయిన్ భీమయ్య, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బుచ్చయ్య, యువ మోర్చా మండలాధ్యక్షుడు గడుసు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక పాలనతో కుంటుపడిన నియోజకవర్గ అభివృద్ధి

- బీజేవైఎం మండల కార్యదర్శి కడల రాజు

నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఖాయమని బీజేవైఎం మండల కార్యదర్శి కడల రాజు అన్నారు. సోమవారం ఆయన శంషాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి ఘన



విజయం సాధించబోతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ శంషాబాద్‌లో చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ప్రజా వ్యతిరేక పాలన కారణంగా శంషాబాద్‌తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న బీజేపీ అభ్యర్థి తోకలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు కారుకొండ ప్రదీప్ పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-దోమ

మండల కేంద్రానికి చెందిన టీవీ9 పవన్ కుమార్ రెడ్డి తల్లి శకుంతల కొన్ని రోజుల కిందట మృతిచెందారు. సోమవారం దశ దినకర్మలో పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీ మల్లేషం, దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి, నాయకులు లక్ష్మయ్య, రాజగోపాల చారి, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, బిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ తనయుడు ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ- కొడంగల్

దుద్యాల మండలంలోని దుద్యాల, అకింపేట్, పోరేపల్లి, కుదురుమళ్ళ గ్రామాలలో బీఆర్ఎస్ యువ నాయకులతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుమారుడు పట్నం హితేష్ రెడ్డి ప్రతి ఇంటికి తిరుగుతూ పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం



సుభిక్షంగా ఉంటుందని ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడిగే శ్రీనివాస్, మైనార్టీ నియోజకవర్గ నాయకులు జావిద్, బసిరెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ కంకణ పురస్కారం అవార్డు అందుకున్న వెంకటయ్య

నవతెలంగాణ-షాద్‌నగర్

భవాని సాహిత్య వేదిక వారు నిర్వహించిన జాతీయ స్థాయి శతాధిక కవి సమ్మేళనంలో స్వర్ణ కంకణ అవార్డును వెంకటయ్య అందుకున్నారు. బహుజనులు అను శీర్షికతో బహుజనుల ఈతి బాధల గురించి కవితాగానం చేశారు. సుమారు వందమందికి పైగా పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన కేసుమల్ల వెంకటయ్యను స్వర్ణ కంకణ అవార్డుతో సత్కరించి అభినందించారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కేశమల్ల వెంకటయ్య కు అవార్డు వరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.





మండలం పట్లూర్ గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచారంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు అశోక్ మైనార్టీ యూత్ మండల అధ్యక్షుడు షఫీ తదితరులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో సోమవారం ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.



మండలం కోట్ మర్పల్లిలో సోమవారం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రాచన్న పీఏసీఎస్ మాజీ చైర్మన్ రఘుపతి రెడ్డి, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మండలం రావులపల్లిలో సోమవారం మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మండలం గుర్రం గట్టు తండాలో సోమవారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రవీందర్, నాయకులు ప్రభాకర్ రెడ్డి, తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.



మండలం కల్యాడలో సోమవారం బీఆర్ఎస్ కార్యాలయాన్ని సర్పంచ్ శివకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా సోమవారం కాంగ్రెస్ యువకుల ప్రచారం నిర్వహించారు.

నవతెలంగాణ-మర్పల్లి